ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.8 కనిష్ఠం 23.2



ఆదిలాబాద్

జిల్లా వార్తలు

5

బుధవారం 9 జూలై 2025



ఉట్నూర్ సహకార సంఘం వద్ద యూరియా కోసం క్యూకట్టిన రైతులు

యూరియా కోసం రైతుల నిరీక్షణ

ఉట్నూర్: ఆరుగాలం పంటలు పండించడానికి శ్రమిస్తున్న అన్నదాతలు యూరియా కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నాయి. ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం వద్ద మంగళవారం రైతులు ఉదయం ఏడు గంటల నుంచి క్యూకట్టి సిబ్బంది కోసం ఎదురు చూపులు చూశారు. సోమవారం సైతం ఒక లారీ నిండా ఉన్న 444 బ్యాగుల యూరియాను రైతులకు అమ్మినప్పటికీ.. దొరకని రైతులు మంగళవారం ఉదయమే యూరియా కోసం కార్యాలయానికి చేరుకున్నారు. అప్పుడే లారీ రావడంతో ఉదయం 10గంటల నుంచి రైతులకు సహకార సంఘం అధికారులు యూరియాను పంపిణీ చేశారు. గత నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తునప్పటికీ రైతులు తమకు కావాల్సిన యూరియాను ముందస్తుగా నిల్వ చేసుకుంటున్నారు. ఉట్నూర్ మండలంలో రైతులు వానాకాలం పంట కాలంలో 20 వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేస్తున్నారు. మరో ఐదు వేల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేస్తూ ఉండడంతో రైతులకు యూరియా అవసరం ఏర్పడిందని మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. 1.16 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు కావాల్సినంత అందుబాటులో ఉందని.. ఇంకా 300 మెట్రిక్ టన్నుల యూరియా కోసం ఇండెంట్ పంపించామని ఆయన పేర్కొన్నారు.



ఎస్సైగా బాధ్యతలను స్వీకరిస్తున్న ప్రవీణ్‌కుమార్

ఉట్నూర్ ఎస్సైగా ప్రవీణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

ఉట్నూర్, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ పోలీసు సబ్ ఇన్స్‌పెక్టర్‌గా ప్రవీణ్‌కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ నుంచి ఉట్నూర్‌కు బదిలీ కావడంతో బాధ్యతలు స్వీకరించారు. బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణిరాజేశ్ ఆధ్వర్యంలో నాయకులు నూతన ఎస్సైని సన్మానించారు. ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా మాణిక్ ప్రభు

గుడిహత్నూర్, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఇన్‌చార్జి ఎంపీడీవో మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మాణిక్ ప్రభు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీవో మహ్మద్ అబ్దుల్ హై మంచిర్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది వీడ్కోలు పలికారు. ఎంపీవో దిలీప్‌కుమార్, ఆయా పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యం

ఉట్నూర్, జూలై 8(ఆంధ్రజ్యోతి): పౌష్టికరమైన ఆహారం తీసుకుంటేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీఓ మాస ఉమాదేవి అన్నారు. మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాఠశాల ఆరోగ్యం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో కూరగాయలతో పాటు పప్పు, గుడ్లు మెనూ ప్రకారం అందించడం జరుగుతుందని అన్నారు. పోషక విలువలు కూడిన ఆహారం భుజించడం ద్వారా విద్యార్థుల్లో మేదాశక్తి పెరుగుతుందన్నారు. సరైన ఆహారం లేని సమయంలో విద్యార్థుల్లో రక్తహీనత ఏర్పడుతుందని తద్వారా రోగ నిరోధక శక్తి తగ్గిపోయి విద్యార్థులు బాగా చదవలేక పోతారని అన్నారు. ఆరోగ్యం కాపాడుకోవడానికి పౌష్టికరమైన ఆహారం భుజించడంతో పాటు క్రీడల పట్ల, వ్యాయామం పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. సూపర్‌వైజర్ మంజులత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరి

బజార్‌హత్నూర్, జూలై 8(ఆంధ్రజ్యోతి) సమతుల్య ఆహారంతో ఆరోగ్యంగా ఉంటారని, విద్యార్థులు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఐసీడీఎస్ ఏకనామికల్ కో ఆర్డినేటర్ నిఖిలేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నూర్ గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ఆరోగ్య పాఠశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదివే పిల్లలందరు ఆకు కూరలు, కూరగాయలు, గుడ్లు తమ భోజనంలో ఉండేలా చూడాలని సూచించారు. కుటుంబంలో పౌష్టికాహార సముతుల్యతతో విద్యార్థుల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరేందర్, క్లస్టర్ రిసోర్స్ కొమ్ము రవికుమార్, ఉపాధ్యాయులు అనిత, సంఘమిత్ర, మల్లేశం, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

నార్నూర్, జూలై 08 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు కష్టపడి విద్యాభ్యాసం చేస్తే ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని, మీపై ఆశలు పెట్టిన తల్లిదండ్రుల కల సాకారం చేయవచ్చని ఐటీడీఏ జీసీడీఓ చాయా అన్నారు. మంగళవారం మండలంలోని నార్నూర్, మన్నాపూర్, జమాడా పాఠశాల పర్యటించి విద్యార్థులు రాస్తున్న బెస్ కోర్డినేటింగ్ టెస్టును పర్యవేక్షించారు. విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు గ్రూపులుగా విభజించాలని ఆదేశించారు. ఆడె విశ్వనాథ్, వనిత, అధికారులు ఉన్నారు.

ఎక్కువ ధరకు యూరియా విక్రయిస్తే చర్యలు తప్పవు : ఏవో

బోథ్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): వ్యాపారులు ఎక్కువ ధరలకు యూరియాను విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి రవితేజ పేర్కొన్నారు. మంగళవారం సోనాల మండల కేంద్రంలోని ఆగ్రో సెంటర్‌లో రూ.320లకు యూరియా బస్తా విక్రయిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, అయితే ఈ విషయమై విచారణ చేపడతామన్నారు. ఎక్కువ ధరలకు యూరియా విక్రయించినట్లయితే షాపుల వారికి యూరియా సరఫరా నిలిపివేస్తామన్నారు. కొంతమంది రైతులు యూరియా విక్రయాలపై ఆందోళన చేపట్టిన విషయాన్ని అడిగి తెలుసుకుందామని, అయితే ఎక్కువ ధరల్లో యూరియా విక్రయిస్తే కేసులు తప్పవన్నారు.

'ప్రజా సంక్షేమాన్ని వదిలి మీడియా ఈవెంట్లు : పాయల

ఆదిలాబాద్ అర్బన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్, బీఆర్ఎస్ రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని వదిలి సవాళ్ల పేరుతో మీడియా ఈవెంట్లు నిర్వహిస్తున్నాయని బీజేపీ ఎమ్మెల్యే పాయలశంకర్ మండిపడ్డారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజా సమస్యలు చర్చకు రావద్దని ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే విధంగా రాజకీయ సవాళ్లతో ఒకరిపై ఒకరు మీడియా వేదికగా విమర్శించుకుంటున్నారన్నారు. పదేళ్ల పాలించిన బీఆర్ఎస్, 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరుపై చర్చ పెడదామని సవాల్ విసిరారు. కాళేశ్వరం విచారణ, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, ఈ కార్ రేస్ కేసు ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం శాసనసభలో సమాధానం చెప్పకుండా నువ్వు ఏడ్చినట్టు చేయు నేను కొట్టినట్టు చేస్తా అంటూ ఇరు పార్టీలు వ్యవహరిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లాలామున్న, మయూర్ చంద్ర, జోగు రవి, ఆకుల ప్రవీణ్, విజయ్‌కుమార్, రాజేశ్, కరుణాకర్ రెడ్డి, రమేష్, శ్రీనవాస్, తదితరులు పాల్గొన్నారు.



● అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న యూరియా వ్యాన్లతో పోలీసులు

సరిహద్దులు దాటుతున్న యూరియా..

ఆదిలాబాద్, జూలై 8(ఆంధ్రజ్యోతి): జిల్లాలో యూరియా అక్రమ రవాణాకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. కొందరు వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా మహారాష్ట్రకు తరలిస్తూ అమ్మేసుకుంటున్నారు. దొరికితే దొంగ లేదంటే దొర అనే చందంగా యూరియా అక్రమ రవాణా సాగుతోంది. వరుసగా పట్టుబడుతున్నా.. వ్యవసాయశాఖ అధికారులు కట్టడి చర్యలు చేపట్టక పోవడంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇటీవల భీంపూర్ మండలానికి అక్రమంగా తరలించిన యూరియాను పట్టుకున్న సంఘటనను మరిచి పోకముందే.. తాజాగా బేల మండలంలో మహారాష్ట్రకు తరలిస్తున్న రెండు యూరియా వ్యాన్‌లను పట్టుకుని రైతులు పోలీసులకు అప్పగించారు. అసలే జిల్లాలో యూరియా కొరత తీవ్రంగా కనిపిస్తుంది. ఇదే అదునుగా కొందరు ఫర్టిలైజర్ వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ అడ్డగోలుగా అమ్మేసుకుంటున్నారు. పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలో యూరియాకు భారీ డిమాండ్ ఉండడంతో వ్యాపారులు అక్కడికి తరలిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పంటలకు యూరియాను వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. అందుబాటులో ఎరువులు లేకపోవడంతో రోజుల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎరువులు వేయడం ఆలస్యమైతే పంట ఎదుగుదల నిలిచిపోతుందని అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం నుంచి జూన్‌లో జిల్లాకు యూరియా సరఫరా కాకపోవడంతో ఎరువుల నిల్వలు అంతంత మాత్రంగానే ఉన్నట్లు అధికారిక వర్గాల ద్వారా తెలుస్తుంది.

ఆగని అక్రమ దందా

డిమాండ్‌కు సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న వ్యాపారులు, దళారులు కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు అమ్మేసుకుంటున్నారు. మహారాష్ట్ర సరిహద్దు మండలాలైనా భీంపూర్, తాంసి, తలమడుగు, బేల, జైనథ్ మండలాల నుంచి యథేచ్ఛగా ఎరువులు, విత్తనాలను పొరుగు రాష్ట్రానికి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. బేల మండలం నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న రెండు యూరియా వ్యాన్‌లను పట్టుకున్న రైతులు పోలీసులకు అప్పగించారు. ఇందులో సుమారుగా 200 వరకు యూరియా బ్యాగులు ఉన్నట్లు తెలుస్తుంది. జిల్లా రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై అక్రమంగా యూరియాను అమ్మేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇదంతా వ్యవసాయ శాఖ అధికారుల కనుసన్నల్లోనే సాగుతుందన్న విమర్శలు లేకపోలేదు. అధికారుల వైఫల్యం కారణంగానే యూరియా కొరత ఏర్పడుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లా సరిహద్దులపై సరైన నిఘా సారించక పోవడంతో అక్రమ దందాలకు అడ్డుకట్ట పడడం లేదు. ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ బృందాల తనిఖీలు కూడా నామ మాత్రంగానే కనిపిస్తున్నాయి. గడిచిన పక్షం రోజుల్లోనే రెండుసార్లు అక్రమంగా తరలిస్తున్న యూరియా పట్టుబడడం చూస్తుంటే జిల్లాలో పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో తెలుస్తునే ఉంది.



రైతులు పట్టుకున్న యూరియా బస్తాలు





రైతులు అడ్డుకుని పోలీసు స్టేషన్‌కు తరలించిన యూరియా వ్యాన్లు

మంత్రి హెచ్చరికలు బేఖాతరు

ఇటీవల జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో ప్రధానంగా వ్యవసాయ శాఖ పనితీరు, రైతుల ఇబ్బందుల పైననే చర్చించారు. నకిలీ విత్తనాలు, ఎరువుల అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరించాలని జిల్లా అధికారులను మంత్రి ఆదేశించారు. అయినా వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకున్నట్లే కనిపించడం లేదు. సమీక్షా సమావేశానికి హాజరైన వ్యవసాయ శాఖ అధికారుల వద్ద సరైన వివరాలు లేక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా అధికారుల తీరు మారినట్లు

(తరువాయి 6వ పేజీలో...)

జిల్లాలో 250 పాఠశాలల్లో ఆరోగ్య పాఠాలు

● గురుకుల పాఠశాలల్లో వసతుల కల్పనకు రూ.70 లక్షల మంజూరు : జిల్లా కలెక్టర్ రాజర్షి షా ● పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి

బోథ్, జూలై 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో 250 పాఠశాలల్లో ఆరోగ్య పాఠాలు నేర్పడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎదిగితేనే వారు చదువుల్లో రాణించి ఉన్నతులుగా ఎదుగుతారన్నారు. ఇప్పటి నుంచి ఐఏఎస్, ఐపీఎస్ డాక్టర్ కావాలన్నా ఆశయంతో చదవాలని విద్యార్థులకు వివరించారు. శారీరకంగా ఎదగడంకు తీసుకోవాల్సిన ఆహారాన్ని వివరించారు. భోజనానికి ముందు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని అంతే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం చెడిపోతుందని, తంబాకు, గుట్కా వంటి వాటిని వినియోగించడం వల్ల క్యాన్సర్‌కు దారి తీస్తుందన్నారు. బాల్య వివాహాలు అనర్థాలకు దారి తీస్తాయని బాలికలు ఈ విషయాన్ని తమ తల్లిదండ్రులకు వివ రించాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యాలతో పాటు చదువుపైన దృష్టి సారించాలని చిన్నప్పటి నుంచే నాయకత్వం లక్షణాలు అలవర్చుకోవాలని సూచించారు. ఆరోగ్య పాఠశాలలో వివరించే ఆరు సూత్రాలను పాటించాలని టు జీరో ఫోర్ సెవెన్ వరకు తెలంగాణ యువత అన్ని రంగాల్లో రాణించి దేశానికి దిక్సూచిగా నిలవాలని సంకల్పంతో ఉండాలని కోరారు. ఆరోగ్య బడి వల్ల విద్యార్థుల్లో ఆరోగ్యంపై మరింత అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థినులు సానిటరీ ప్యాడ్స్ వినియోగించాలని, నిర్లక్ష్యం చేయవద్దని కోరారు.

కాగా, గురుకుల పాఠశాలలో దాదాపు రెండు గంటల పాటు గడిపిన జిల్లా కలెక్టర్ ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కళాశాలలో విద్యార్థుల వైద్యం కోసం ఏర్పాటు చేసిన గదిని పరిశీలించి అందులో ఉన్న మందులను, డ్యూటీ ఏఎన్ఎంను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సలోని చావ్‌రా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదవాలని ఉన్నతులుగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, తహసీల్దార్ సుభాష్ చంద్ర, ఎంపీడీవో రమేష్, ఏఓ రవితేజ, ఎంపీఈఓ అఖిల్ కుమార్, మండల విద్యాధికారి మహమ్మద్ హుస్సేన్, ప్రిన్సిపాల్ సంగీత, ఆరోగ్య పాఠశాల కోఆర్డినేటర్ అజయ్ పాఠశాల సిబ్బంది లతా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అటవీ శాఖ అధికారి ప్రణయ్, డిప్యూటీ రేంజ్ అధికారి నాగోరావ్ తదితరులు పాల్గొన్నారు.



● గురుకుల కళాశాలల మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

● 'సంతలో సమస్యలు పరిష్కరించండి'

మండల కేంద్రంలో ప్రతీ మంగళవారం నిర్వహించే సంత అంగడిలో కనీస సౌకర్యాలు లేవని వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సరైన వసతులు కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు జక్కుల వెంకటేష్ వినతిపత్రం అందించారు. సమస్యలను విన్న కలెక్టర్ అక్కడే ఉన్న ఎంపీడీవో అని పిలిచి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పొచ్చెర గ్రామంలోని ఫంక్షన్ హాల్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బందితో పాటు ఆత్మ చైర్మన్ జి.రాజు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది విధుల వివరాలు అడుగుతున్న కలెక్టర్

సమయ పాలన పాటించకపోతే చర్యలు

బోథ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ రాజార్షిషా మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించి వారి వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. అలాగే, ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది డాక్టర్లు సకాలంలో హాజరుకావాలని, లేకుంటే చర్యలు తప్పవని పేర్కొన్నారు. విధి నిర్వహణలో డాక్టర్లు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపట్ల అసహనం వ్యక్తపరిచారు. విధులకు హాజరవుతున్న సిబ్బంది పనితీరును తెలుసుకునేందుకు త్వరలో బయోమెట్రిక్‌ను ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ డి.గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ జి. రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా అధికార ప్రతినిధి పశువుల చంటితో పాటు పలువురు ఉన్నారు.

ఇందిరా మహిళా శక్తి సంబరాలను జయప్రదం చేయండి

● మండల సమాఖ్య సమావేశంలో డీపీఎం రమాకాంత

తలమడుగు, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఈనెల 12 నుంచి 18 వరకు నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలను విజయవంతంగా చేయాలని డీపీఎం రమాకాంత కోరారు. మంగళవారం మండల వసుంధర మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అదే విధంగా గత సంవత్సరం మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు బ్యాంకు లింకేజీ ద్వారా 318 స్వయం సహాయక సంఘాలకు రూ.23 కోట్ల 63 లక్షల రుణాలు అందించడం జరిగిందన్నారు. తలమడుగు మండలంలో 755 స్వయం సహాయక సంఘాలు 8015 మహిళలు ఉన్నారన్నారు. అదే విధంగా ఈ సంవత్సరం 21 కోట్ల 96 లక్షలతో 593 స్వయం శాఖ సంఘాలకు రుణాలు అందించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. అదే విధంగా వాటర్ షెడ్ ద్వారా 316 మంది మహిళలకు కోటి 58 లక్షల రుణాలు అందించామన్నారు. అంతేకాకుండా మహిళా సంఘాలను మరింత బలోపేతంగా చేసేందుకు స్వయం ఉపాధి కింద శ్రీనిధి పథకం ద్వారా రూ.రెండు కోట్ల 63 లక్షలతో 486 మందికి రుణాలు అందించామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఏకరూప దుస్తులను 4,176 మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్వయం సంఘాల ఏపీఎంలు చంద్రశేఖర్, కిరణ్, సీసీలు ఆశమ్మ, స్వామి, వివిధ గ్రామాల స్వయం శాఖ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీపీఎం రమాకాంత



చదవడంలో విద్యార్థుల స్థాయిని నిర్ధారిస్తున్న అధికారులు

సంపూర్ణ విద్య సామర్థ్యాల లక్ష్యం కోసం స్థాయి నిర్ధారణ పరీక్షలు : పీవో

ఉట్నూర్, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని ఐటీడీఏ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల్లో సంపూర్ణ విద్య సామర్థ్యాల కోసం విద్యార్థుల స్థాయి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా తెలిపారు. సోమవారం ప్రారంభించి మంగళవారం వరకు రెండు రోజుల పాటు 133 ఆశ్రమ పాఠశాలల్లో 53 దిశా మోడల్ విద్యా సంస్థల్లో మూడు నుంచి తొమ్మిదవ తరగతి వరకు చదువుకుంటున్న 25,619 మంది విద్యార్థిని విద్యార్థులకు స్థాయి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. అన్ని ఆశ్రమ పాఠశాలలను ఆంగ్ల మాధ్యమం పాఠశాలలుగా మార్చిన తర్వాత దశల వారీగా ఇంగ్లీష్ నాణ్యత సాధన కోసం వివిధ బోధన నైపుణ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ప్రాజెక్టు అధికారి వివరించారు. దీని కోసం ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, బోధన కార్యక్రమాలు పుస్తకాల ద్వారా అందిస్తున్నామన్నారు. విద్యార్థుల స్థాయి నిర్ధారణ కోసం ఎస్‌సీఈఆర్‌టీ మార్గదర్శకాలకు అనుగుణంగా రెండు రోజులు స్థాయి నిర్ధారణ పరీక్షలు నిర్వహించామన్నారు.ఈ పరీక్షల నిర్వహణకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. ఏటీడీఓల ఆధ్వర్యంలో ప్రశ్న పత్రాలు అందించి పరీక్షల నిర్వహణకు కృషి చేశారన్నారు. సీనియర్ ఉపాధ్యాయులను ప్రత్యేక పరిశీలకులుగా నియమించామన్నారు. ఈ పరీక్షల్లో విద్యార్థులకు మార్కులు ఉండవని, మార్కులు చెబితే విద్యార్థులు అసంతృప్తికి లోను అవుతారని భావించి అంశాల వారీగా విద్యార్థుల స్థాయిని గుర్తిస్తామన్నారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు చదవడం, రాయడం, సంఖ్యలు గుర్తించి చదవడం, రాయడం, సంఖ్యలను పోల్చడం, 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు చదవడం, చదివి అర్థం చేసుకోవడం, సొంతంగా రాయడం, నైపుణ్యం ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల స్థాయి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ విధానం ద్వారా విద్యార్థులు మరింత పట్టుదలతో చదివే అవకాశాలు ఉంటాయని పీవో వివరించారు.

రోగులకు సరైన వైద్యం అందించాలి

● జిల్లా ఏజెన్సీ అదనపు వైద్యాధికారి కుడ్మెత మనోహర్

నార్నూర్, జూలై 8(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల కారణంగా రోగాలతో బాధపడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగాలు ప్రజలకు మంచి వైద్యం అందించి వారి ఆరోగ్యం పట్ల జాగ్రతలు తీసుకోవాలని జిల్లా ఏజెన్సీ అదనపు వైద్యాధికారి కుడ్మెత మనోహర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోనిఇ ప్రభుత్వ ఆస్పత్రి సందర్శించి రోగులుకు మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు సలహా సూచనలు ఇచ్చారు. వర్షాలు కారణంగా గ్రామాలు పర్యటించాలన్నారు. సీజనల్ వ్యాదులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వెంట వైద్యులు జితేందర్ రెడ్డి, సుంకన్న, హెచ్ఈఓ తులసిదాస్, నాందేవ, చరణ్ దాస్, లక్ష్మీ, సుశీల, సత్య, గణేష్ కుమారి, విలాస్, జవహర్, ఇస్వర్, తదితరులు ఉన్నారు.

'మహిళలు ఆర్థిక సమృద్ధిని సాధించాలి'

జైనథ్, జూలై 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక సమృద్ధిని సాధించాలని ఐకేపీ ఆదిలాబాద్ డీపీఎం సాయవకుల అన్నారు. మహిళ శక్తి సంబరాలలో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన జైనథ్ ఇందిరమ్మ మండల సమాఖ్య కార్యాలయంలో సంబారాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ స్వయం సహాయక సంఘాల మహిళలను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నాగుల భగవండ్లు, ఇందిరమ్మ మండల సమాఖ్య అధ్యక్షురాలు కందిసుజాత, కార్యదర్శి రూప, కోశాధికారి లక్ష్మిలతో పాటు సీసీలు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు వైఎస్ఆర్

ఆదిలాబాద్, జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజానాయకుడు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళ వారం ప్రజాభవన్‌లో దివంగత ముఖ్యమంత్రి జయంతిని పురస్కరించుకుని వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గిమ్మసంతోష్, దిగంబర్‌రావుపాటిల్, గుడిపల్లినగేష్, భూపెల్లిశ్రీధర్, సెడ్మకి ఆనంద్‌రావు, బండిదేవిదాస్, దాసరి ఆశన్న, ప్రవీణ్‌రెడ్డి, మహేందర్, శ్రావణ్‌నాయక్, గౌతంరెడ్డి, అంజద్‌ఖాన్, శ్రీలేఖ, షబానా, జ్యోతి తదితరులున్నారు.

ఉట్నూర్ : మండల కేంద్రంలోని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగారాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్‌ఇక్బాల్, ఖానాపూర్ నియోజక వర్గం యువజనకాంగ్రెస్ అధ్యక్షులు ఆత్రంరాహుల్‌లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంచిపాలన అందించడంతో పాటు రాష్ట్రంలోని ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అందించారన్నారు. కార్యక్రమంలో ఆర్టీఏ జిల్లా సభ్యుడు దూట రాజేశ్వర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాదాబాయి, కొత్తపల్లిమహేందర్, కొట్నాక్ ఉమేష్, బిరుదల లాజర్, పెందూరు కళావతి, మేస్రం భాగ్యలక్ష్మి, కడమండ్ల రాజమణి,కొడప రాదాబాయి తదితరులు పాల్గొన్నారు.

మావల: ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహోన్నత నాయకుడు, మరణం లేని మహానాయకుడు డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి అని ఆయన్ను ఎన్నటికీ మరిచిపోలేమని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మావలలోని ఆయన నివాసంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, అసెంబ్లీ యూవజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సామా రూపేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్, కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, యువజన కాంగ్రెస్ టౌన్ ఉపాధ్యక్షులు రంజిత్ రెడ్డి, మావల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరు పాక సురేష్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు గౌతమ్, ఆఫ్సార్ ఖాన్, రెండ్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ : కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నాయకుడిగా ఎదిగిన మహానేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ క్యాంప్ కార్యాలయంలో వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంత్ రావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు హీరా సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాయుడి రవి, ఆత్మ డైరెక్టర్లు సింగరపు స్వామి, కుంట శంకర్ పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో విద్యతోనే భవిష్యత్తు

నార్నూర్, జూలై 08 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు మంచి కష్టపడి విద్యాభ్యాసం చేస్తే అనుకున్న లక్ష్యం సాధించవచ్చు పోటీ ప్రపంచంలో విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని ఇంటర్మీడియట్ విద్య డిప్యూటీ సెక్రటరీ ఆర్.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెంట ప్రిన్సిపల్ కేవీ కేశవులు, ఏజీఎంసీ కె. వెంకటరమణ, బాలాజీ కాంబ్లే, సుజాత, దోమకొండ సుజాత, రచన ఉన్నారు.

బైండోవర్ ఉల్లంఘించినందుకు రూ.50 వేల జరిమానా

బోథ్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుట్ట పక్క తండాకు చెందిన మట్టచందర్ సింగ్ అనే వ్యక్తి గతంలో దేశిదార్ విక్రయిస్తూ పలు మార్లు పట్టుబడ్డాడని ఎక్సైజ్ సీఐ జుంఫికర్ అహ్మద్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేస్తే మరోసారి దేశీదారు విక్రయించనని పేర్కొన్నాడని వివరించారు. 50 వేలు జరిమానా విధించి చాలన్ కట్టించడం జరిగిందని ఆయన తెలిపారు.

గవర్నర్‌ను కలిసిన మాజీ ఎంపీ

ఆదిలాబాద్, జూలై 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవువర్మను మాజీ ఎంపీ సోయంబాపురావ్ మర్యాద పూర్వకంగా హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఆదివాసులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అమలుకు సిద్ధమైన జీవో నంబర్ 49ని రద్దు చేసి ఆదివాసీ హక్కులను కాపాడాలని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ పేరిటా జారీ చేసిన 49 జీవో ఆదివాసుల హక్కులను కాలరాసే విధంగా ఉందని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోడుభూముల సమస్యను సానుకూలంగా పరిష్కరించేందుకు ముందుకు వస్తున్న క్రమంలో 49 జీవో కేంద్ర ప్రభుత్వం జారీ చేయడం సమంజసం కాదన్నారు.ఇప్పటికే ఆదివాసీలు ఆందోళనలు చేస్తూ 49 జీవోను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ జీవో ప్రభావంతో 339 గ్రామాలకు చెందిన ప్రజలు పూర్తిగా నిరాశ్రయులయ్యే ప్రమాదం ఉందన్నారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు 49 జీవోను రద్దు చేస్తున్నట్లు ఆదేశాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. దీంతో ఆదివాసీ సమస్యల పై రాష్ట్ర గవర్నర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అఖిల భారత గోండ్వాన మహాసభ ఉపాధ్యక్షులు సిడాం అర్జు, కుర్సంగే మోతిరాం,రాజుగోండు రాష్ట్ర కార్యదర్శి పెందూరుసుధాకర్, మడావినర్సింగ్‌రావు, సాను, ఆత్రంలింగు, ఆత్రంచందన్‌షా, ఆత్రంలింగారావు తదితరులున్నారు.


వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

యూరియాను తరలిస్తున్న ఐదుగురిపై కేసు

● ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి

ఆదిలాబాద్, జూలై8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న ఫర్టిలైజర్ (యూరియా)ను అక్రమంగా తరలిస్తున్న ఐదుగురి పై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆదిలాబాద్ డీఎస్పీ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలను వెల్లడించారు.ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పై ఇస్తున్న ఫర్టిలైజర్‌ను రైతులకు అమ్మకుండా, అక్రమంగా మోసపూరితంగా వ్యవహరించి హాకా నిర్వాహకులు మహారాష్ట్రకు అధిక ధరలకు అమ్ముతున్నట్లు రైతుల ద్వారా లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు రెండు వాహనాలను సీజ్ చేసి ఐదుగురి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బేల మండలంలో మార్క్‌ఫెడ్ అనుబంధ సంస్థ హైదరాబాద్ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ అసోసియేషన్ (హాకా) ప్రొప్రైటర్ నిందితులు సునీల్, ఉద్యోగి అజయ్‌లు మహారాష్ట్రకు సంబంధించిన ఫెర్టిలైజర్ దుకాణం యజమాని నిఖిల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. దాదాపు మూడులక్షల విలువ చేసే ఫెర్టిలైజర్‌ను రెండు వాహనాలలో 150 బ్యాగుల్లో యూరియాను అక్రమంగా తరలిస్తుండగా వాహనాలను సీజ్ చేసి వాహన డ్రైవర్లు వాంకడే దిలీప్, చిలకలవార్ చంద్రశేఖర్‌ల పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. రైతుల ద్వారా సమాచారం అందగా త్వరితగతన స్పందించి జైనథ్ సీఐ డి.సాయినాథ్, బేల ఎస్సై నాగనాథ్ బృందం వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. వీరి పై సెక్షన్లు 316, 318 బీఎన్ఎస్ ప్రకారం బేల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న రెండు వాహనాల ఎంహెచ్29ఎం1958, ఏపీ01యూ5172 వాహనాల్లో 67.5 క్వింటాళ్ల ఫర్టిలైజర్‌ను మహారాష్ట్రకు తరలించకుండా జిల్లా పోలీసు యంత్రాంగం అడ్డుకొని నిర్వాహకుల పై కేసు నమోదు చేసిందని తెలిపారు. పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి


ఎంపీ నగేష్‌ను సన్మానిస్తున్న నాయకులు

తలమడుగు, జూలై 8(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసినందుకు కృషిచేస్తానని ఆదిలాబాద్ ఎంపీ నగేష్ అన్నారు. మంగళవారం తన నివాసంలో ఇటీవల బీజేపీ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైనందుకు తలమడుగు మండల బీజేపీ పార్టీ నాయకులు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోనూ బిజెపి పార్టీ అధికారంలోకి రానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి పథకాలు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కనపర్తి చంద్రకాంత్, బోండ్ల వెంకట స్వామి, శ్రీనివాస్ రెడ్డి, నారాయణ రెడ్డి, తోట కిష్టు, బర్ల కైలాస్, జోగు మోహన్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

నేరడిగొండ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): నేరడిగొండ మండల నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఇమ్రాన్‌ని తన బృందంతో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. వారి వెంట మండల యూత్ అధ్యక్షులు హీరా సింగ్, బోథ్ బ్లాక్ ఆత్మ డైరెక్టర్‌లు సింగరపు స్వామి, కుంట శంకర్, యువ నాయకులు ఎం.డి.సద్దాం, గజ్జల అశోక్, విలాస్, ముక్తార్, రహిల్, దయాకర్, సోలంకి, ప్రశాంత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి సంబరాలు

సిరికొండ, జూలై 8(ఆంధ్రజ్యోతి): మహిళల ఆర్థిక స్వావలంబన కోసం వ్యాపార రంగంలో రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఐకేపీ ఏపీఎం సంతోష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాల సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సంఘంలో ఉన్న సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రమాద బీమా, రుణ బీమా వర్తింపజేస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు, పెట్రోల్ పంపులు నిర్వాహణ, చేపల పెంపకం, పెరిటి కోళ్ల పెంపకం, పాల డైరీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దీంతో తమ కాళ్లపై తాము నిలబడి, కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండేలా స్వల్ప వడ్డీతో అధిక ప్రయోజనం కలిగిస్తుందన్నారు.

సరిహద్దులు దాటుతున్న యూరియా..

(5వ పేజీ తరువాయి...)

కనిపించడం లేదు. నకిలీ విత్తనాలు, ఎరు వుల కొరతను సృష్టించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యాపారులపై కఠినంగా వ్యవహరించకపోవడమే ఇలాంటి పరిస్థితికి కారణమన్న వాదనలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే నకిలీ విత్తనాలు, ఎరువుల అక్రమ రవాణా ఆగడం లేదంటున్నారు. అంతేకాకుండా అన్నితెలిసిన అధికారులే తేలికగా తీసుకోవడంతో అన్నదాతలకు అవస్థలు తప్పడం లేదు.

అధికారుల కనుసన్నల్లోనే..

క్షేత్రస్థాయిలో యూరియా డిమాండ్, రైతుల అవసరాలను అంచనా వేయకుండానే అధికారులు అడ్డగోలుగా ఎరువులను కేటాయించడం అసలు సమస్యగా మారింది. అలాగే ఎరువుల విక్రయాలు, స్టాక్ నిల్వలపై ఎప్పటికప్పుడు నిఘా సారించక పోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మండలస్థాయి అధికారులతో కుమ్మకవుతున్న కొంత మంది వ్యాపారులు అధిక ధరలకు సబ్సిడీ యూరియాను అమ్మేసుకుంటున్నారు. ఇదంతా అధికారుల కను సన్నల్లోనే జరుగుతుందన్న విమర్శలు వస్తున్నాయి. బేల మండలంలోని హాకా కేంద్రంగా మహారాష్ట్రకు యూరియాను తరలిస్తున్నారు. అక్కడి రైతుల డిమాండ్‌ను బట్టి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. తాజాగా బేల సరిహద్దుల్లో పట్టుకున్న యూరియా మహారాష్ట్రలోని మాతార్ జున్ గ్రామానికి తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.దీంతో నలుగురిపై బేల పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఓ ప్రధాన రాజకీయ పార్టీ నేత ఒత్తిళ్లతోనే మహారాష్ట్రకు యూరియాను తరలించేందుకు అధికారులు అనుమతించినట్లు తెలిసింది. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు జరిపితే అసలు బాగోతం బయటపడే అవకాశం ఉందంటున్నారు.

ఆదిలాబాద్ యువతికి డాక్టరేట్ పట్టా

ఆదిలాబాద్, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్.గుణశ్వేత రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ పట్టాను అందించినట్లు తెలిపారు. స్థానిక సీసీఐలో పని చేస్తున్న కె.సత్యసుందరబాబు కూతురు గుణశ్వేత ఎంఎస్‌సీ పీహెచ్‌డీలో మైక్రోబయాలజి విభాగంలో డాక్టరేట్ పట్టా పొందినట్లు తెలిపారు. తమ కూతురు పీహెచ్‌డీలో పట్టా అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు.

అటవీ అధికారులను అడ్డుకున్న రైతులు

ఉట్నూర్, జూలై8 (ఆంధ్రజ్యోతి): మొక్కలు నాటడానికి వెళ్లిన అటవి శాఖ అధికారులను గంగాపూర్ గ్రామ రైతులు మంగళవారం అడ్డుకున్నారు. బీర్సాయిపేట కవ్వాల్‌టైగర్‌జోన్ అటవి రేంజి అధికారులు గంగాపూర్ ప్రాంతంలోని కొంత మంది రైతుల భూముల్లో వన మహోత్సవం పురస్కరించుకుని మొక్కలు నాటడానికి వెళ్లగా తాము ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటు పంటల ఆధారంగా జీవిస్తున్నామని తమ పొట్టలు కొట్టడానికి ప్రభుత్వం అటవి శాఖ అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటినట్లయితే తాము ఊరుకోమని చేరుకుంటూ పెట్రోల్ బాటిల్ చూపిస్తూ అటవి అధికారులతో వాగ్వాదానికి దిగారు. తాము మొక్కలు నాటే భూమి అటవి ప్రాంతందని రెవెన్యూ భూమి కాదని ఎఫ్ఆర్ఓ అరుణ పేర్కొన్నప్పటికి రైతలు ఊరుకోక పోవడంతో అటవి అధికారులు వెను తిరిగారు.

కేసీఆర్‌ని కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకుని వారు ఆయురారోగ్యాలతో చల్లగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండగా ఉండాలని కోరారు.

'అగ్నిప్రమాద బాధితులకు అండగా నిలుస్తాం'


చెక్కును అందజేస్తున్న ట్రస్టుచైర్మన్ బోస్లే మోహన్‌రావ్ పాటిల్

భైంసా, జూలై 8 (ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలో అగ్నిప్రమాదం బారినపడి నష్టపోయిన బాధిత కుటుంబాలకు తమ ట్రస్టు అన్ని విధాలుగా అండదండగా నిలుస్తామని మోహన్‌రావ్ ప్రజాట్రస్టు చైర్మన్ బోస్లే మోహన్‌రావ్ పాటిల్ వెల్లడించారు. ఇటీవల విద్యుదాఘాతంతో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన భైంసా పట్టణంలోని కిసాన్‌గల్లికి చెందిన రియాజ్‌ఖాన్ కుటుంబానికి మంగళ వారం ట్రస్టు ద్వారా ఆర్థికసాయం, నిత్యావసర సరుకులను అందజేసిన సందర్భంగా మాట్లాడారు. ఇందులో పట్టణ మైనార్టీ ప్రముఖులు ఇస్మాయిల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్ఆర్

● భైంసా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్రే


నివాళి అర్పిస్తున్న ప్రతినిధులు

భైంసా, జూలై 8 (ఆంధ్రజ్యోతి): అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలతో లబ్ది చేకూర్చిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సదా చిరస్మరణీయుడని భైంసా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్రే పేర్కొన్నారు. మంగళవారం భైంసాలోని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య శ్రీ , ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 , ఉచిత విద్యుత్ తదితర పథకాలతో పేద,మధ్య తరగతి ప్రజానీకం కలలను సాకరం చేసిన మహనీయుడి వైఎస్అర్ అని కొనియాడారు. యువజన కాంగ్రెస్ ప్రతినిధి రవి, పార్టీ ప్రతినిధులు పోతన్న యాదవ్, ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ సాహేబర్‌రావ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామదేవతలకు పూజలు

కుభీర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో మంగళవారం గ్రామదేవతలకు ఘనంగా పూజలు చేశారు. మండల కేంద్రంలోని గ్రామదేవతలకు బ్యాండు మేళాలతో ప్రధాన వీధుల గుండా శోభాయాత్రగా వెళ్లి పూజలు చేశారు. అనుకూలంగా వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని, అంటు వ్యాధులు దరిచేరవద్దని పూజలుచేసి మొక్కులను తీర్చుకున్నారు.

బాల భారతి ఎన్నికలు

ముథోల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 2025-26 విద్యా సంవత్సరానికి గాను 'బాలభారతి' (విద్యార్థుల కమిటీ)ని ఎంపిక చేసేందుకు నమూనా ఎన్నికలను బ్యాలెట్ పేపర్స్ సహాయంతో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 1వ తగరతి నుంచి 10వ తరగతి వరకు గల 600ల మంది విద్యార్థులు, 30 మంది ఆచార్యులు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ముథోల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు అధ్యాపకులు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందజేస్తుందని అధ్యాపకులు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రహరీ నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

కడెం, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : కడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదన పుతరగతి గదులు, ప్రహరీగోడ నిర్మించాలని ప్రిన్సిపాల్ సుదర్శన్ అధ్యాపకులతో కలిసి ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు వినతిపత్రం అందజేశారు. 280 మంది విద్యార్థులు చదువుతున్న కళాశాలలో 12 తరగతి గదులు అవసరం ఉండగా 6 గదులతో సరిపెడుతున్నామన్నారు. గదుల కొరత ప్రహరీ లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని త్వరగా నిర్మించాలని కోరారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ప్రిన్సిపాల్

బాసరలో దొంగల హల్‌చల్


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

బాసర, జూలై 8(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో సోమవారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. బొర్రగణేష్ కాలనీలో నాలుగు ఇళ్లకు కన్నం పెట్టి అందినకాడికి దోచుకున్నారు. బియ్యం బస్తాలు, ఎలక్ట్రికల్ వస్తువులు, ఇతర సామగ్రి విలువైన డాక్యుమెంట్‌లు వంటివి తీసుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. ఇంటిఎదుట ఉన్న బైక్‌ను తీసుకెళ్లిన దుండగులు గ్రామంలో మరోకాలనీలో వదిలేసి వెళ్లారు. ఎత్తుకెళ్లిన వస్తువులను చూస్తుంటే స్థానికులై ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. తాళాలు వేసిన ఇళ్లనే టార్గెట్‌గా చేసుకొని చోరీలకు పాల్పడ్డారు. సీసీ కెమెరాల రికార్డులో ఇద్దరు దుప్పట్లు కప్పుకొని తిరిగినట్లు నమోదయింది. బాసర ఎస్సై శ్రీనివాస్ సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

కడెం ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఎస్సై సాయికిరణ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కడెం, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కడెం సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సాయికిరణ్‌ను కడెం మండల కాంగ్రెస్ నాయకులు ముడికే మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఎస్సై సాయికిరణ్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కడెం మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సతీష్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కడెం మండల అధ్యక్షులు గంగాధర్, రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు ఉచితంగా రావాలి

నిర్మల్‌టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు ఉచితంగా ఏర్పాటు చేసి, నడిపించాలని బీసీ, ఎస్టీ, జేఏసీ జిల్లా కన్వీనర్ రామగిరి రవీందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో సూర్యారావుకు విజ్ఞాపనపత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం నిజంగా బీసీ, ఎస్సీ, ఎస్టీల చదువులపై చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ పాఠశాలలకు కూడా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. దాదాపు 22 వేల ప్రభుత్వ స్కూళ్లలో 60 శాతం మంది విద్యార్థులకు కనీస రవాణా సౌకర్యం లేక ఎంతో ఇబ్బందులతో చదువును సాగిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.

సమస్యలు పరిష్కరించండి


అధికారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో సాగర్‌రెడ్డి

కుభీర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మండల పరిషత్ కార్యాలయానికి వచ్చే గ్రామస్తులు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎంపీడీవో సాగర్‌రెడ్డి సూచించారు. మంగళవారం కార్యాలయంలో సిబ్బంది, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పించన్లు, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, గృహలక్ష్మీ తదితర పథకాల్లో తప్పిదాలు సవరించుకునేందుకు వచ్చే గ్రామస్తులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలన్నారు. రానున్న సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో గత ఎన్నికల వివరాలు పోలింగ్ కేంద్రాల పరిస్థితి, స్థితిగతులపై చర్చించారు. అధికారులు మోహన్‌సింగ్, రెహమాన్, సిబ్బంది తదితరులున్నారు.

విద్యతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలి

కుభీర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చదువుతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని 32 తెలంగాణ బెటాలియన్ ఆర్మీ హవల్దార్ బ్రిజేష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. మంగళ వారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులకు దేహదారుఢ్య, కంటిచూపు పరీక్షలను నిర్వహించారు. ప్రతి విద్యార్థి దేశ సేవకు అంకితం కావాలన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా నిత్యం వ్యాయామం చేసి దేశ రక్షణ కోసం ఆర్మీలో చేరాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఆర్మీజవాన్ సంజయ్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.


విద్యార్థులకు పలు సూచనలు చేస్తున్న ఆర్మీ జవాన్లు

ఆర్టీసీ బస్సులు ఉచితంగా రావాలి

నిర్మల్‌టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు ఉచితంగా ఏర్పాటు చేసి, నడిపించాలని బీసీ, ఎస్టీ, జేఏసీ జిల్లా కన్వీనర్ రామగిరి రవీందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో సూర్యారావుకు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం నిజంగా బీసీ, ఎస్సీ, ఎస్టీల చదువులపై చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ పాఠశాలలకు కూడా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీసభ్యులు సొన్న భూమేష్, కల్లూరు సుధాకర్, రాజు మహారాజ్, సీహెచ్.శ్రీనివాస్, కుందూరు వినోద్ పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి సంబరాలు

నర్సాపూర్(జి) జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని నర్సాపూర్ డీపీఎంలు విజయలక్ష్మి, మారుతి పిలుపునిచ్చారు. మంగళవారం నర్సాపూర్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళాసంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీపీఎంలు మాట్లాడుతూ... మహిళలు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇది మహిళల వ్యక్తిగత ఎదుగుదలకే కాకుండా కుటుంబాల ఆర్థికస్థిరత్వానికి కూడా దోహదపడుతుందని చెప్పారు. మహిళా సంఘాలు మరింత చురుకుగా పనిచేసి సభ్యులను ఆర్థికఅభివృద్ధి పథంలో నడిపించాలని డీపీఎంలు ఆకాంక్షించారు. సంఘసభ్యులందరూ కలిసికట్టుగా కృషిచేస్తే ఎలాంటి లక్ష్యానైనా సాధించవచ్చని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీఎంలు సునంద, హరిజబాయి, సీసీ ముత్యం పాల్గొన్నారు.

నిర్మల్ రూరల్ : మండలంలోని మహిళా సమాఖ్య నందు మహిళాశక్తి సంబరాల సమావేశం నిర్వహించినట్లు మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న తెలిపారు. సమావేశంలో అడిష నల్ డీఆర్డీవో చరణ్ దాస్ మాట్లాడుతూ... 15 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు కిషోర అబ్బాయిలను సంఘంలో చేర్చడం, లోన్ బీమా, ప్రమాద బీమా, వడ్డీ లేని రుణాల గురించి తెలిపారు. కార్య క్రమంలో డీపీఎం ఫైనాన్స్ గంగన్న, డీపీఎం నాన్ ఫార్మ్ మారుతి, డీపీ ఎం ఎస్ఎస్ హేమలత, ఏపీఎం బోసు, సీసీలు సంతోష్, నర్సయ్య, భోజ న్న, జ్యోతిర్మయి, రేఖ, ఎంఎస్ సిబ్బంది సుజిత, రవి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలికి ఘన సత్కారం

లోకేశ్వరం, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాజుర గ్రామంలో గల ఒకటవ అంగన్‌వాడీ ఉపధ్యాయురాలుగా 34 సంవత్సరాలుగా సేవలందించిన లలిత గత నెలలో రిటైర్డ్ అయ్యారు. మంగళవారం లలితను గ్రామస్థులు, అంగన్‌వాడీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు పెద్దలు మాట్లాడారు. ఆమె చేసిన నిస్వార్థ సేవలను అందరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్తా గౌడ్, మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్, ఏఎన్ఎం గోదావరి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో వన మహోత్సవం

లోకేశ్వరం, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ గౌతమ్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. కళాశాలను ఎల్లవేళలా పచ్చగా ఉండేటట్లు మార్చడమే లక్ష్యంగా చెట్లను పెంచుతామని కళాశాల ప్రిన్సిపాల్ గౌతమ్ అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సంఘం జిల్లా అధ్యక్షులు వినోద్, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్‌లో ఎక్కడ చూసినా కూరగాయల వ్యర్థాలే

నిర్మల్ రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : గాంధీ కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో దుర్వాసనతో కంపు కొడుతుంది. గత రెండు రోజులుగా ఎక్కడ పడితే అక్కడ కుళ్లిన కూరగాయల వ్యర్థాలు పారబోయడంతో దుర్వాసన వెదజల్లుతుందని, దీనికి తోడు వర్షం కారణంగా మార్కెట్‌లోకి వెళ్లాలంటే ముక్కున వేలేసుకుని వెళ్లే పరిస్థితి ఉందని ప్రజలు వాపోతున్నారు. వ్యర్థాలను తొలగించాలని కోరుతున్నారు.

నేడు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ముథోల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న పెట్టుబడిదారుల అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలపై, నాలుగులేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, బుధవారం జరిగే సార్వత్రి సమ్మె జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. హరిత పిలుపునిచ్చారు. మంగళవారం ముథోల్‌లో చేసిన సమ్మె ప్రచారం సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో బీడీ కార్మికులు సురేష్, విఠల్ పాల్గొన్నారు.

ఏజెన్సీలో ప్రబలుతున్న వ్యాధులు!

● గడిచిన పది రోజుల్లోనే 1,900 మందికి పైగా జ్వరాలు ● ఉమ్మడి ఆదిలాబాద్‌లోని పలు గ్రామాలల్లో వైద్య శిబిరాల ఏర్పాటు
● ముమ్మరంగా ర్యాపిడ్ ఫీవర్ సర్వేలు ● అప్రమత్తం అవుతున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

ఉట్నూర్, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ గిరిజన గ్రామాలలో ప్రబలుతున్న వర్షాకాలం వ్యాధుల పట్ల ఏజెన్సీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. గత నెల 24 నుంచి శుక్రవారం వరకు పది రోజుల్లో 662 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 49265 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా 1910 మంది జ్వరాలతో బాధపడుతుండగా వైద్య సేవలు అందించారు. ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా ఆదేశాల మేరకు ఏజెన్సీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కుడిమెత మనోహర్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పిట్టబొంగరం, జరిగాదిగూడ, లింగాపూర్, కెరమెరి, గిన్నెధరి,రొంపల్లిఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సమస్యాత్మక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుగా గుర్తించి పీహెచ్‌సీల పరిధిలోని గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడానికి వాహనాలు కేటాయించారు. దీంతో డాక్టర్లు తమ సిబ్బందితో ప్రతఈరోజు ఆయా గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ గిరిజన ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. ఉట్నూర్ ఏడీఎంహెచ్‌ఓ పరిధిలో 32ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నా.. 7 సమస్యాత్మక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గుర్తించి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు.

కొత్తనీటితో ప్రబలుతున్న పలు రోగాలు

ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాలలో వర్షాకాలం వ్యాధులు ప్రబలకుండా చూడడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పటికి వర్షాలు పడడంతో తాగునీటి వనరులలో కొత్త నీరు చేరడం వల్ల జ్వరాలు, డయేరియా, దగ్గు, జలుబు లాంటి వ్యాధులు ప్రబలుతున్నాయి. ఉట్నూర్ మండలంలోని దంతనపల్లి, షాంపూర్, హస్నాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ఉట్నూర్ మండల కేంద్రంలోని జిల్లా ఆసుపత్రికి సైతం వ్యాధుల భారీన పడిన ప్రజలు తరలి వస్తున్నారు. ఉట్నూర్ జిల్లా ఆసుపత్రికి వస్తున్న రోగులలో అధిక శాతం మంది జ్వరాలతో బాధపడుతున్నట్లు కనిపిస్తున్నారు. జ్వరాలు అధికంగా ఉన్నప్రజలను అడ్మిట్ చేసుకుని వైద్యం అందిస్తున్నారు. పీహెచ్‌సీలలో కూడా ప్రతిరోజు ఔట్ పేషెంట్లు పెరుగుతున్నారని వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు. ఉట్నూర్ మండలంలోని కోలంగూడ గ్రామంలో టేకం బాగుబాయి గత మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతు ఇంటి వద్దనే వైద్యం అందుకుంటుంది. గ్రామంలో ఉన్న ఆశాకార్యకర్త ద్వారా మాత్రలు తీసుకుని వాడుతున్నట్లు తెలిపింది. మండలంలోని గిరిజన గ్రామాలలో జ్వరాలు ప్రబలుతుండడంతో ఆసుపత్రులకు చేరి వైద్యం అందుకుంటున్నామని ఆయా గ్రామాల గిరిజనులు తెలిపారు.


ఉట్నూర్ ఆసుపత్రిలో వైద్యం అందుకుంటున్న జ్వరాల బాధితులు


నీటి నిల్వ పాత్రలను శుభ్రం చేస్తున్న వైద్య సిబ్బంది


గిరిజన గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరం

అధికారికంగా 1910 మందికి జ్వరాలు

గత పది రోజుల్లో ఉట్నూర్ ఏజెన్సీలోని గిరిజన గ్రామాలలో అధికారికంగా 1910 మందికి జ్వరాలు రావడంతో వైద్యం అందించడం జరిగిందని అధికారులు పేర్కొంటున్నారు. గత నెల 24 నుంచి ఈ నెల 4 వరకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు 662 వైద్య శిబిరాలు నిర్వహించి 49265 మందికి ఔట్ పేషెంట్ పరీక్షలు నిర్వహించారు. అందులో 1910 మంది జ్వరాలతో బాధపడుతు బాధపడుతుండగా 1616 మంది టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించారు. 235 మంది డయేరియా బారీన పడినట్లు గుర్తించారు. 1098 మందికి ఆర్బికిట్ల ద్వారా 1910 రక్త నమునాలు స్వీకరించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఎలాంటి కీటక జనిత వ్యాధుల భారీన పడలేదని గుర్తించి మాత్రలు అందించడం ద్వారా జ్వరాలు తగ్గుముఖం పట్టాయని వైద్య సిబ్బంది తెలిపారు.

ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నాం

: డాక్టర్ కుడిమెత మనోహర్, ఏడీఎంహెచ్‌వో



ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ర్యాపిడ్ ఫీవర్ సర్వేలు ముమ్మరంగా నిర్వహిస్తున్నాం. ఆయా గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రోగాల భారీన పడిన ప్రజలకు వెంటనే వైద్య సేవలు అందిస్తున్నాం. ఏజెన్సీలోని 32 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

బాసరలో గురు పౌర్ణమి వేడుకలు

● సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు ● ఘనంగా వేదవ్యాస మహర్షి ఆరాధనోత్సవం

బాసర, జూలై 8(ఆంధ్రజ్యోతి): చదువుల మాత బాసర సరస్వతీ దేవస్థానంలో గురుపౌర్ణమి వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేడుకలను పురస్కరించుకొని ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయమే సరస్వతీ అమ్మవారికి విశేష అభిషేకపూజ జరిపారు. అనంతరం అమ్మవారి ఆలయం నుంచి వేదవ్యాసముని ఆలయం వరకు మంగళవాయిద్యాలతో చేరుకొని వ్యాసముని ఆలయంలో ఆరాదనోత్సవాలు నిర్వహించారు. ఉత్సవ సంకల్పం, గణపతి పూజ, పుణ్యావచనం, అగ్నిస్థాపన వంటి కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. దినమంతా వ్యాసముని ఆలయంలో వేదపండితులు మంత్రోచ్ఛరణలతో వివిధ దేవతాపూజలు నిర్వహించారు. ఆలయ ఈవో సుధాకర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ శరత్‌పాఠక్, వైదిక సిబ్బంది పూజల్లో పాల్గొన్నారు.


వ్యాసముని ఆలయానికి మంగళవాయిద్యాలతో శోభాయాత్రగా వెళ్తున్న ఆలయ పండితులు, అధికారులు


వ్యాసమహర్షి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ పండితులు

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ఆందోళన

కుభీర్, జూలై 8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తా నుంచి వెటర్నరీ ఆసుపత్రి వరకు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని మంగళవారం గ్రామస్థులు స్థానిక అన్నబాహుసాఠే విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. దాదాపు అరగంట సేపు బైఠాయించారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బంది కలిగింది. నాయకులు బోయిడి విఠల్, కనకయ్య, మాట్లాడారు. మండలంలోని డొడర్న సాయి నగర్ తండాల నుండి డొడర్న 5వ నెంబర్ తండా వరకు చేపడుతున్న రోడ్డు పనులతో ఓవర్‌లోడ్ వాహనాలు, టిప్పర్‌లు రాకపోకలు నడుస్తుండడంతో రోడ్డు పూర్తిగా గుంతలమయమైంది. దీంతో రోజు గ్రామస్తులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై కృష్ణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సముదాయించారు. సంబంధిత గుత్తేదారుతో ఫోన్‌లో మాట్లాడి చెడిపోయిన రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. దీంతో స్పందించిన గుత్తేదారు రోడ్డుపైన ఏర్పడిన గుంతలను పూడ్చివేశారు.


గ్రామస్థులతో మాట్లాడుతున్న పోలీసులు


రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చివేస్తున్న దృశ్యం


చింతగూడెం అటవీ ప్రాంతంలో మొరం తవ్వకు పోగా.. మిగిలిన గుట్ట


44వ జాతీయ రహదారి పక్కనే ఉన్న నేరడిగొండ మండలంలో కుప్టి గ్రామం వద్ద కరిగిపోతున్న ఎర్రమట్టిగుట్ట

కనుమరుగవుతున్న గుట్టలు

● పట్టనట్లుగా మైనింగ్, రెవెన్యూ అధికారుల తీరు

బోథ్, జూలై 8(ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టర్ల ధన దాహానికి నియోజకవర్గంలోని నేరడిగొండ, బోథ్ మండలాలలో ఎర్ర మొరంతో పాటు స్థానికంగా ఉన్న గుట్టలపై లోకల్ మొరం కోసం గుట్టలను కాంట్రాక్టర్లు కరిగించేస్తున్నారు. అయితే పత్రికలలో వార్తలు వస్తే తప్ప అధికారులు అటువైపు వెళ్లడం లేదంటున్నారు. మిగితా సమయాలలో అధికారులు మొరం గుట్టలన్నీ వారికే అప్పజెప్పారేమోనని పేర్కొంటున్నారు. కాగా, నేరగొండ మండలంలోని కుప్టి, కుమారి గ్రామాల సరిహద్దుల్లో 44వ జాతీయ రహదారి పక్కనే ఉన్న ఎర్ర మొరం గుట్టలను తవ్వేసుకుపోతున్నారు. అంతేగాక కుమారి గ్రామం వెనుక ఉన్న అసైన్డ్ ప్రైవేట్ వ్యక్తుల భూముల్లో తవ్వకాలు జరుపుతున్నారు. మరోవైపు అటవీ భూమి పక్కనే తవ్వకాలు కొనసాగుతుండగా.. అధికారులు చూస్తున్నారా? లేదా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక బోథ్ మండలంలోని టివి(టి) చింతగూడ, సోనాల మండలం సమీపంలోని గుర్రాల తండా గ్రామ పొలిమేరలలో నేరడిగొండ మండలంలోని వడ్డూర్ గ్రామ పరిసరాలలో లోకల్ మొరం తవ్వకాలు కొనసాగుతున్నాయి. ప్రతిరోజు వందల సంఖ్యలో ట్రాక్టర్లు టిప్పర్లు మొరం తరలిస్తున్న పట్టించుకునేవారు కరువయ్యారని పలువురు పేర్కొంటున్నారు. కాగా, అక్రమ మొరం తవ్వకాల విషయమై స్థానికులు ఫిర్యాదు చేస్తేనే మైనింగ్, రెవెన్యూ అటవీ శాఖ అధికారులు వస్తున్నారని.. లేకుంటే చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నేరడిగొండ మండలంలోని కుప్టి గ్రామం సమీపంలో అక్రమంగా మొరం తవ్వుతున్న జేసీబీని అధికారులు ఇటీవల సీజ్ చేశారు. కాగా, అక్రమ మొరం తరలింపు వ్యాపారంపై పోలీస్ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం.

సార్ మీటింగ్‌కు పోతే.. బడికి సెలవు!!

● ఒకే ఉపాధ్యాయుడు.. 52 మంది విద్యార్థులు ● అధికారులకు విన్నవించినా.. పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

తలమడుగు, జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేస్తూ ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నప్పటికీ ఆదివాసి మారుమూల గిరిజన గ్రామాల విద్యార్థులకు సరైన విద్య అందడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేందుకు విద్యార్థులు ముందుకు వస్తున్నప్పటికీ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు చదువులు అందడం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలకు వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని కొండపైన ఉండే మారుమూల గిరిజన గ్రామమైన పల్సి (బి) తండాలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 52 మంది విద్యార్థులు ఉండగా కేవలం ఒకే ఒక ఉపాధ్యాయుడు ఉండడంతో విద్యార్థులకు సరైన విద్య బోధన అందించలేకపోతున్నారు. పాఠశాలకు సంబంధించిన ఏదైనా మీటింగ్ ఉపాధ్యాయుడు వెళితే ఆరోజు పాఠశాలకు సెలవు. అంతేకాకుండా రెండు రూములు ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల కొరతతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఒకే గదిలో 52 మంది విద్యార్థులను ఉంచి విద్య బోధనలు అందిస్తున్నారని ఉపాధ్యాయుడు రామారావు తెలిపారు. మరో ఉపాధ్యాయుని. లేదా సీఆర్టీలను నియమించాలని సంబంధిత ఐటీడి అధికారులకు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు విన్నవించిన ఎవరు స్పందించడం లేదన్నారు . అంతేకాకుండా పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ కోసం వంటశాల లేకపోవడంతో పాఠశాలలోనే మధ్యాహ్న భోజనాన్ని నిర్వహించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఇకనైనా ఉన్నత అధికారులు దృష్టి సాధించి పల్స్(బి) తండా పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఉట్నూర్ ఐటిడిఎ పిఓ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.



● మండలంలోని పల్సి(బి) తండా పాఠశాల


52 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు బోధిస్తున్న దృశ్యం


ఒకే రూంలో కూర్చొని విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు

ఆదివాసీ పిల్లలంటే ప్రభుత్వానికి చిన్నచూపు

: ప్రకాష్, గ్రామస్థుడు



మార్నూల గిరిజన గ్రామాల్లో చదువుకునే ఆదివాసి పిల్లలంటే ప్రభుత్వానికి చిన్న చూపే. పాఠశాలలో 52 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఉపాధ్యాయులను నియమించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. గతంలో పాఠశాలలో ఉపాధ్యాయులు నియమించాలని అధికారులకు విన్నవించిన ఎవరు పట్టించుకోవడం లేదు. వెంటనే ఐటీడీఏ అధికారులు స్పందించి ఉపాధ్యాయులు నియమించాలి.


ఆలయంలో అఖండ సాయి నామ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న భక్తులు

గండి రామన్న క్షేత్రంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

● ప్రారంభమైన అఖండ సాయినామం
● 48 గంటల పాటు కొనసాగనున్న సంకీర్తన

నిర్మల్ టౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని గండి రామన్న క్షేత్రంలో కొలువుదీరిన సాయిబాబా ఆలయంలో ఈ నెల 10న గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. వేడుకల్లో భాగంగా 48 గంటల పాటు నిరాటంకంగా కొనసాగే అఖండ సాయి నామ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సామభీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్‌రెడ్డి, సాయి దీక్ష సేవా సమితి అధక్షుడు లక్కడి జగన్మోహన్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు సంబంధించి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం ఇక్కడి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని అఖండ సాయి నామ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ముథోల్ మండలం చించాల, కామోల్, ఎడ్‌బిడ్ తదితర గ్రామాలకు చెందిన 60 మంది సాయి భక్త భజన మండలి బృందం ఈ కార్యక్రమంలో పాల్గొంటుందన్నారు. సాయి సంకీర్తన జరిగే ఈ 48 గంటల పాటు భక్తుల దర్శనం కోసం ఆలయం తెరిచే ఉంటుందని తెలిపారు. గురు పౌర్ణమి రోజైన గురువారం ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. పూజల అనంతరం నిర్వహించే మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో నాయకులు వెంకట్రామ్ రెడ్డి, భూరాజ్, తదితరులతో పాటు సాయి దీక్ష సేవా సమితి సభ్యులు ఉప్పుల నందు, నారాయణ రెడ్డి, జిందం గోవర్ధన్, మహేందర్ యాదవ్, లక్ష్మణ్, శ్రీధర్, సుదర్శన్ మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థికి సన్మానిస్తున్న భాగ్యనగర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శేఖర్

సీఏ ఫలితాలలో ప్రతిభ చాటిన విద్యార్థికి సన్మానం

నిర్మల్ రూరల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): సీఏ ఫలితాలలో ప్రతిభ చాటిన విద్యార్థికి సన్మానం చేసినట్లు పట్టణంలోని భాగ్యనగర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మెంగ శేఖర్ మంగళవారం తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ... భాగ్యనగర్ కాలనీకి చెందిన మానపల్లి సురేష్ కుమారుడు మానపల్లి వేదిక్ సీఏ ఫైనల్‌లో మొదటి ప్రయత్నంలోనే మంచి ఫలితాలు సాధించాడని తెలిపారు.


ఇదీ సోనాలలోని ప్రధాన రోడ్డు పరిస్థితి

ప్రధాన రహదారిపై వెళ్లాలంటే భయం భయం!!

బోథ్, జూలై 8(ఆంధ్రజ్యోతి): నూతనంగా ఏర్పాటైన సోనాల మండల కేంద్రంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామంలోని ప్రధాన రహదారి బురదమయంగా కావడంతో ఈ రోడ్డుపై నడిచేవారు భయం భయంగా నడవాల్సి వస్తుంది. పక్కనుంచి ఏదైనా వాహనం వెళ్తే పాదచార్లపై బురదపడడం ఖాయం అని వాపోతున్నారు.

● **సంత తర్వాత అంతా బురదనే..**

మండల కేంద్రంలో ప్రతి బుధవారం అంగడి కొనసాగుతుంది. సంత రోజున వ్యాపారులు బురదలో వ్యాపారాలు నిర్వహించుకోవాల్సి వస్తుంది. సంత అనంతరం ప్రధాన రోడ్డుపై చెత్తాచెదారంతో పాటు మట్టి పేరుకపోవడంతో రోడ్డంతా బురదతో నిండిపోతుంది. చెత్తాచెదారాన్ని గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించిన రోడ్డుపై ఉన్న బురద మాత్రం అలాగే ఉండిపోతుంది. దీంతో రోడ్డంతా గుంతల మయంగా మారిందని గ్రామస్థులు వాపోతున్నారు. సంత కోసం వేరే స్థలం లేకపోవడంతో రోడ్డుపైనే కొనసాగించాల్సి వస్తుందని వాపోతున్నారు. గ్రామ పంచాయతీ వారు తైబజార్ వేలం నిర్వహించిన వసతుల కల్పనలో విఫలమయ్యారని విమర్శలు వస్తున్నాయి.

దశాబ్దాలుగా ఇదే పరిస్థితి..

: భీమరావు పాటిల్, గ్రామస్థుడు



దాదాపు రెండు దశాబ్దాలుగా ఈ రోడ్డు పరిస్థితి ఇలాగే ఉంది. వర్షాకాలం వచ్చిందంటే రోడ్డుపై నడవడం కష్టంగా ఉంది. కొత్తగా వచ్చిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు రోడ్డు నిర్మాణం గురించి విన్నవిస్తూనే వస్తున్నాం. త్వరలోనే రోడ్డు నిర్మిస్తామని చెబుతున్నా.. హామీగానే మిగిలిపోతున్నది. ఇప్పటికైనా ఈ విషయమై అధికారులు దృష్టి సారించి.. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పచ్చదనంతో ఆహ్లాదం, ఆరోగ్యం

దిలావర్‌పూర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : పచ్చని మొక్కలతో ఆహ్లాదం లభించడంతో పాటు ఆరోగ్యానికి కూడా మంచిదని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డా. ప్రియాంక అన్నారు. మంగళవారం వైద్య సిబ్బందితో కలిసి ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొక్కల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను పేషెంట్లకు వివరించారు. ఉదయం లేవగానే పచ్చని మొక్కలను చూస్తే కళ్లకు మంచిదన్నారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు పెం చితే ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. ప్రతీఒక్కరు మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, పేషెంట్లు పాల్గొన్నారు.



గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు (ఫైల్)

యాంటి డ్రగ్ సోల్జర్స్

- జిల్లాలో పోలీసుల గంజా గస్తీ
- ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ ఏర్పాటు
- సరిహద్దుల్లో ప్రత్యేకంగా చెక్‌పోస్టులు

నిర్మల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గంజాయికి బానిసలు అవుతున్న యూత్ సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతుండడాన్ని పోలీసుశాఖ సీరియస్‌గా తీసుకుంటోంది. ఇప్పటికే పెద్ద ఎత్తున గంజాయి వల్ల జరిగే నష్టం గురించి అటు విద్యార్థులకు, యువకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ గంజాయి వినియోగం మాత్రం తగ్గడం లేదు. డ్రగ్ ఫ్రీ తెలంగాణలో భాగంగా నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల దీని కోసం గాను ఓ సరికొత్త ప్రోగ్రాంకు నడుం బిగించారు. గంజా గస్తీ పేరిట ఇక విస్తృతంగా పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఇన్ ఫార్మింగ్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు ముఖ్యంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల భాగస్వామ్యంతో యాంటీ డ్రగ్ సోల్జర్స్‌ను నియమించేందుకు నిర్ణయించారు. ఈ యాంటీ డ్రగ్ సోల్జర్స్ తమ తమ పరిధిలో గంజాయి వినియోగంతో జరిగే దుష్పరిణామాలను అక్కడి యూత్‌కు వివరించి వారిని గంజాయి వైపు మరలకుండా చూసుకోనున్నారు. యూత్‌ను పూర్తిస్థాయిలో చైతన్యవంతం చేసి వారు ఇక నుంచి గంజాయికి దూరంగా ఉండేట్లు చేయడమే గంజా గస్తీ లక్ష్యమని ఎస్పీ తెలిపారు. కాగా జిల్లా ఎస్పీ ఆఫీస్‌లో హెల్ప్‌లైన్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారి విషయంతో పటు గంజాయిని అమ్ముతున్నవారు, వినియోగిస్తున్న వారి వివరాలను హెల్ప్ లైన్ సెంటర్ 87126 59599కు తెలపాలని, సమాచారం అందించే వారి పేర్లు, వివరాలన్నింటినీ గోప్యంగా ఉంచుతామని పోలీసులు భరోసా ఇస్తున్నారు.

సరిహద్దుల్లో చెక్‌పోస్టులు

మహారాష్ట్ర వైపు నుంచి జిల్లాలోకి జరుగుతున్న గంజాయి రవాణాను అడ్డుకునేందుకు ఎస్పీ ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీని కోసం సరిహద్దుల్లోని పోలీస్ స్టేషన్ల సిబ్బందికి బాధ్యతలు అప్పజెప్పారు. అలాగే భైంసా ప్రాంతంలో రెండు, నిర్మల్ ప్రాంతంలో ఒకటి, ఖానాపూర్ వైపు మరొక చెక్‌పోస్ట్‌ను గంజాయి రవాణా అడ్డుకునేందుకు ఏర్పాటు చేశారు. చెక్‌పోస్ట్‌ల వద్దనే కాకుండా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రధాన కూడళ్లలో వాహన తనిఖీలను కూడా ముమ్మరం చేయనున్నారు.

ఇతర మత్తు పదార్థాల పైన నజర్

చాలా జిల్లాల్లో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలపైన కూడా పోలీసులు దృష్టి సారిస్తున్నారు. గంజాయికి తోడుగా మత్తు ఇంజక్షన్లు, టానిక్‌లు, టైరు పంచర్లకు ఉపయోగించే బోనసిక్స్ లాంటి పేస్టు తదితర మత్తు పదార్థాలను యువత వినియోగిస్తూ మత్తులో జోగుతుండడాన్ని పోలీసులు పరిగణలోకి తీసుకుంటున్నారు. దీంతో పాటు కల్లులో ఉపయోగిస్తున్న క్లోరల్ హైడ్రేట్, ఆల్ఫ్రాజోలం లాంటి వాటిని కూడా జిల్లాలోకి రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేయనున్నారు. జిల్లాలోని మత్తు పదార్థాల కట్టడికి అన్ని పోలీస్ స్టేషన్‌ల వారీగా చురుకైన సిబ్బందిని రంగం లోకి దించేందుకు నిర్ణయించారు.



మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు (ఫైల్)

ప్రసవాలు పెరిగేలా చర్యలు చేపట్టాలి

- డీసీహెచ్ఎస్ డా.సురేష్



వైద్యాధికారులతో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ డా.సురేష్

భైంసా, జూలై 8 (ఆంధ్రజ్యోతి): బాధ్యతాయుతమైన విధానాల ద్వారా ఆసుపత్రిలో ప్రసవాలు సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని భైంసా ఏరియా ఆసుపత్రి వైద్యాధికారులకు డీసీహెచ్ఎస్ డా.సురేష్ సూచించారు. మంగళవారం ఇక్కడి ఏరియా ఆసుపత్రిని సందర్శించి వైద్యాధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి మాట్లాడారు. అన్ని రకాల అధునిక వైద్యసదుపాయాలు, అనుభవగ్నులైన స్త్రీ వైద్య నిపుణులు, పూర్తిస్థాయి వసతులున్నప్పటికీ ఏరియా ఆసుపత్రి కంటే ప్రైవేట్ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరుగుతుండటం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇలా ఎందుకు జరుగుతుందనే విషయంపై అందరూ ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఇక నుంచి ప్రైవేట్ కంటే ఏరియా ఆసుపత్రిలోనే ప్రసవాలు అధికంగా జరగాలని తెలిపారు. వైద్యాధికారులందరూ సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులను నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రధానంగా గర్భిణీలు,బాలింతరాళ్లకు సకాలంలో మెరుగైనరీతిలో వైద్యసేవలు అందేలా చూడాల్సిన బాధ్యత వైద్యాధికారులందరిపై ఉందన్నారు. సిజేరియన్ ప్రసవాల కంటే సాధరణ ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలన్నారు. ఇందులో ఏరియా ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరిండెంట్ డా.అనిల్‌కుమార్ జాదవ్, వైద్యాధికారుల బృందం పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రి అవరణలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీహెచ్ఎస్ డా.సురేష్ ఏరియా ఆసుపత్రి వైద్యాధికారులతో కలిసి ఆసుపత్రిలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు.

దొరికిన రూ.2,48,000లు

పోలీసులకు అప్పగింత



జిల్లా ఎస్పీకి దొరికిన నగదు అందజేస్తున్న దృశ్యం

నిర్మల్‌రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఆదర్శనగర్‌కి చెందిన విజయ్ కుమార్ అనేవ్యక్తి తన నిజాయితీతో అందరికీ ఆదర్శంగా నిలిచారు. తాను బస్టాండ్ నుంచి ఇంటికి వెళ్తున్న సమయంలో జిల్లాలోని కోర్టువద్ద హోండా షైన్‌బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తి అనుకోకుండా రూ.2,48,000 వేల నగదును కింద పడేసుకున్నాడు. ఈ విషయాన్ని గమనించిన విజయ్‌కుమార్ వెంటనే ఆ వాహనదారుడిని పలుమార్లు పిలిచినా ఆయన పట్టించుకోకుండా ముందుకు వెళ్లిపోయారు. దీంతో ఆయన వెంటనే ఈ విషయాన్ని ఇంటెలిజెన్స్ ఎస్పైకి తెలియజేసి, దొరికిన నగదును అప్పజెప్పాడు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్‌ను జిల్లా ఎస్పీ జానకిషర్మిల అభినందించారు.

అందరికీ అండగా ఉంటా

- నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్



మాయపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలేటి

దిలావర్‌పూర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : తనను సొంత బిడ్డగా ఆదరించి ఎమ్మెల్యేను చేసిన మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని నిర్మల్‌ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ అన్నారు. మంగళవారం మండలంలోని మాయపూర్‌లో రూ.30 లక్షల సీఆర్‌ఆర్ నిధులతో నూతన సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికలు వచ్చిన ప్రతీసారి మాయపూర్ గ్రామస్థులు తనకు అండగా నిలబడ్డారని గుర్తుచేస్తూ ఏ కష్టం వచ్చినా తాను మీ బిడ్డగా మీకు చేరదీస్తా ఇక అన్నగా అండగా ఉంటానన్నారు. ప్రతీ ఎన్నికల్లో మెజార్టీ ఇచ్చిన మాయపూర్ గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటానన్నారు. రూ.3.50 కోట్లతో తారు రోడ్డువేయిస్తానని, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. మాయపూర్ గ్రామస్థులు ఎవరూ ఇళ్లు లేకుండా ఉండకూడదని సొంతఇళ్లు లేని ప్రతీకుటుంబానికి ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రాంనాథ్, వి.సత్యనారాయణ గౌడ్, తాజా మాజీ జడ్పీటీసీ తక్కల రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యం చంద్రకాంత్, మాజీసర్పంచ్ అచ్యు త్‌రావు, బీజేపీ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి, మాజీసర్పంచ్ వీరేష్, విక్రమ్, మధుకర్, నాయకులు మంద మల్లేష్ పాల్గొన్నారు.

మామడ : ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారితో పని చేయాలని నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మామడ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మాజీ నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి.సత్యనారాయణ గౌడ్, నాయకులు బాపు రెడ్డి, రాజారెడ్డి, మండల అధ్యక్షులు రంజిత్ పాల్గొన్నారు.

సోన్ : మండల కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన 67 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్, మాజీ నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి. సత్యనారాయణ గౌడ్, సరికెల గంగన్న, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, నాయకులు హరీష్ రెడ్డి, తహసీల్దార్ మల్లేష్ రెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : మండల కేంద్రంలోని రైతువేదికలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మీ చెక్కులను నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమభీమ్‌రెడ్డిలు కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మొక్కనునాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసీల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, నాయకులు వల్లకొండ సత్యనారాయణ గౌడ్, అడ్వాల రమేష్, గాండ్ల చిన్నయ్య, ఒడ్నాల రాజేశ్వర్, బన్నెబోయిన పోశెట్టి, సురకంటి ముత్యం రెడ్డి, కమల్‌కోట వెంకట్ రెడ్డి, అడిచెర్ల రవి కుమార్, తిప్పని రాజేశ్వర్, అట్ల రామ్‌రెడ్డి, అయిండ్ల శ్రీధర్ రెడ్డి, జీవన్ రెడ్డి, రవీందర్ గౌడ్, తదితరులు ఉన్నారు.



కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేస్తున్న మహేశ్వర్ రెడ్డి

పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి

- ఎంపీడీవో వెంకట రమేష్

లోకేశ్వరం, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో మంగళవారం డ్రైడే కార్యక్రమాన్ని ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశాలు నిర్వహించారు. ప్రతివీధిలో తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... వర్షాకాలం నేపథ్యంలో అనేక రకాలైన వ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా మన చుట్టూ ఉండే ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఒకవేళ నీరు నిల్వ ఉన్నట్లయితే ఆ ప్రదేశంలో దోమలు వ్యాప్తి చెంది వాటి వలన వివిధ రకాల వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వస్తాయన్నారు. ఇలాంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే మన చుట్టూ ఉండే పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రమణ, ఎంపీవో సల్మాన్ రాజ్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రానివ్వద్దు

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశంలో పాల్గొన్న అధికారులు

నిర్మల్‌రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ అవసరాలకు సరిపడినంత ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇసుక లభ్యత, వివిధ నిర్మాణాలకు ఇసుక సేకరణ, ఇసుకఅక్రమ రవాణా నియంత్రణ, భూ భారతి చట్టం, సీఎంఆర్ డెలివరీ, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వచ్చే సంవత్సరం మార్చి నెల వరకు వివిధ ప్రభుత్వ నిర్మాణాలకు అవసరమగు ఇసుకఅంచనా అవసరాల నివేదికలను పంపాలన్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఇసుకబజార్‌లను ఏర్పాటు చేసి, ఆన్‌లైన్ విధానంలో విక్రయాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ ఇసుక విక్రయాల విధానం అమలుతో ఇసుక సేకరణ పారదర్శకత పెరుగుతుందన్నారు. దీనికి సంబంధించి ఇసుక నిల్వ ఉంచుటకు తహసీల్దార్లు స్థలాలను గుర్తించాలన్నారు. ప్రభుత్వ నిర్మాణాలలో వినియోగించే గ్రానైట్, ఇతర మెటీరియల్ సేకరణకు జీరో పర్మిట్ విధానాన్ని అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. జీరో పర్మిట్ అర్హత పొందేందుకు సంబంధిత గుత్తేదార్లు తప్పనిసరిగా ఎండీఎల్ లైసెన్స్ పొందాలన్నారు. ఈ విధానంలో ప్రభుత్వం అనుమతించిన క్వారీల నుంచే నిర్మాణముడి పదార్థాలు పొందాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం అవసరమగు ఇసుకను లభ్యంగా ఉంచుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రత్యేకించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ అవసరాల కోసం అదనపు ఇసుక రీచ్‌లను గుర్తించాలని తెలిపారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మండలాల్లో ఇసుక ధరలు నియంత్రణలో ఉంచాలన్నారు. అనంతరం భూభారతి చట్టం అమలుపై తహసీల్దార్‌లతో సమీక్షించారు. మండలాల వారీగా భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు, పూర్తి చేసిన ఆన్‌లైన్ ప్రక్రియ, జారీచేసిన నోటీసులు, పరిష్కరించిన భూ సమస్యల వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే భూ సమస్య దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. తమ స్థాయిలో త్వరితగతిన పరిష్కరించదగ్గ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నోటీసుల జారీ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిష్కారం ఓటీపీ, ఈకేవైసీ ప్రక్రియ చేయడం కోసం అర్జీదారులకు ముందుగానే సమాచారం ఇవ్వాలన్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన, మిగిలి ఉన్న సీఎంఆర్ ప్రక్రియకు సంబంధించి వివరాలను మిల్లుల వారీగా సమీక్షించారు. సీఎంఆర్ డెలివరీ వెనుకబడి ఉన్న మిల్లర్లకు నోటీసులు జారీ చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించాలని స్పష్టం చేశారు. మిల్లర్ల ఆస్తులను జప్తు చేసి, వేలం వేయాలని తెలిపారు. రేషన్ కార్డుల ఆమోదం ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. మండలాల వారీగా రేషన్ కార్డుల ఆమోదం ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. మంగళవారం ఖానాపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులకు భూమి పూజచేశారు. మండల కేంద్రం సహా బాదనకుర్తి గ్రామంలో ఆరోగ్యఉపకేంద్రాల నూతన భవనాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూమన్న, వైస్ చైర్మన్ మాజీద్, మండల అధ్యక్షులు దొనికెని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు చిన్నం సత్యం, అంకం రాజేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడార్ల గంగ నర్సయ్య, జిల్లా నాయకులు యూ సుఫ్‌ఖాన్, తోట సత్యం, మడిగెల గంగాధర్, జంగిలి శంకర్, సార్ల నర్సయ్య, మదిరె సత్యనారాయణ, జహీ ర్, కాజా, గుడాల రాజన్న, శ్రీనివాస్, శేషాద్రి, తదితరులున్నారు.

దస్తురాబాద్ : పేదింటి ఆడ పడుచులకు కల్యాణలక్ష్మీ పథకం వరం అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం 40 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ బత్తుల విశ్వంబర్, డిప్యూటీ తహసీల్దార్ యాదవ్ రావు, ఎంపీడీవో రమేష్, ఎంపీ వో రమేష్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గం మల్లేష్, యూత్ అధ్యక్షులు గుండా నరేష్, తాజా మాజీ ఎంపీపీ సింగరి కిషన్, నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది జాగ్రత్తగా ఉండాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్

సారంగాపూర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది జాగ్రత్తగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ రాజేందర్ అన్నారు. మంగళవారం సారంగాపూర్ మండలంలోని ధని ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆయన ఆకస్మీకంగా తనిఖీ చేసి క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం హెల్త్‌అసిస్టెంట్ ఆశా కార్యకర్తలు, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రతిరోజు గ్రామాల్లో పర్యవేక్షణ చేసి నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో మందుల కొరతలేదని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో 108 వినియోగించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తక్షన వైద్య సహాయం పొందాలని గ్రామస్తులకు సూచించారు. ఆయన వెంట జిల్లా మాస్ మీడియా అధికారి రవీందర్, వైద్యాధికారి అబ్దుల్ జావాద్, ప్రత్యూష, అశ్రార్ సిద్ధికి, పర్యవేక్షకులు, కృష్ణ మోహన్‌గౌడ్, ప్రేమ్‌సింగ్, ఉషారాణి, ఏఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

నిర్మల్ రూరల్ : సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగిన నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ తెలిపారు. మంగళవారం జిల్లావైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలోని నోడల్ అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగిన నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. అదేవిధంగా గర్భవతులకు సకాలంలో అన్ని రకాలైన పరీక్షలు నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం అయ్యేలా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో నిర్వహిస్తున్న స్టాప్ డయేరియా, టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. సమావేశంలో కార్యక్రమం నిర్వహణ అధికారులు డాక్టర్ ఆశిష్ రెడ్డి, డాక్టర్ సౌమ్య, డీపీహెచ్ఎన్‌వో సాయమ్మ, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి బారె రవీందర్, డీడీఎం గంగాధర్, జిల్లాలోని నోడల్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి

ఎన్‌సీసీ శిక్షణకు 48 మంది విద్యార్థుల ఎంపిక

నిర్మల్ రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : ఎన్‌సీసీ శిక్షణకు 49 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు 32 బెటాలియన్ హవల్దార్ రమేష్ తెలిపారు. పట్టణంలోని రవి ఉన్నత పాఠశాలలో యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, దేశభక్తి, సామాజిక సేవవంటి విలువలను పెంపొందించడం కోసం ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్)లో చేర్చడానికి 32 తెంగాణ బెటాలియన్ - ఆదిలాబాద్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ శిక్షణ కోసం 49 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో బెనట్‌సింగ్, కరస్పాండెంట్ వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ రాణి, కేర్ టేకర్ సాకేత్, కృష్ణవేణి, పీఈటీ ఖయ్యుం ఖాన్ పాల్గొన్నారు.

బోరిగాం పల్లె ప్రకృతి వనం హద్దులు చూపించాలని వినతి

లక్ష్మణచాంద, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బోరిగాం గ్రామంలో పల్లె ప్రకృతి వనం భూమి కబ్జాకు గురి అయ్యిందని ప్రతి పక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణల కారణంగా లక్ష్మణచాంద మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఒడ్నాల రాజేశ్వర్‌ల ఆధ్వర్యంలో మండల తహసీల్దార్‌ను మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనానికి మూడు ఎకరాల 20 గుంటల భూమిని కేటాయించడం జరిగిందని, అట్టి భూమికి సంబంధించిన హద్దులు చూపించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రమేష్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్‌దాస్, నాయకులు ప్రభాకర్, బిట్లింగ్ రజినీకాంత్, శ్రీనివాస రెడ్డి, కల్లెడ భూమన్న, భీమేష్, సుభాష్, అశోక్, కలీం, షాదుల్లా, బొజ్జ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ సరితకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం